క్లుప్తంగా

బాధిత మహిళకు న్యాయం చేయాలి



పాలకొల్లు ప్రభుత్వాసుపత్రిలో బాధిత మహిళను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్సీ మేకా

పాలకొల్లు అర్బన్: దళిత మహిళపై దాడి చేసిన నిందితులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబు కోరారు. అగ్రవర్ణాల దాడిలో గాయపడి పాలకొల్లు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న గృహ సారథి, దళిత మహిళ రొక్కాల మేరీని శనివారం శేషుబాబు పరామర్శించి ధైర్యం చెప్పారు. డీఎస్పీ, సీఐలతో ఫోన్లో మాట్లాడి మేరీకి న్యాయం చేయాలని కోరారు. ఆయన వెంట ఆసుపత్రి సలహా మండలి సభ్యుడు చినిమిల్లి గణపతిరావు, పసుపులేటి వీరాస్వామి, సనమండ శాస్త్రి తదితరులు ఉన్నారు.

మేరీ ఘటనపై విచారణ చేయాలి

పాలకొల్లు సెంట్రల్: రొక్కాల మేరిపై జరిగిన దాడి ఘటనపై అధికారులు మరో సారి సమగ్ర విచారణ జరిపించి తగిన న్యాయం చేయాలని రాష్ట్ర చర్మకారుల సంక్షేమ సమితి అధ్యక్షులు విశ్యాంబాబు తెలిపారు. శనివారం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న మేరిని పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్‌పై శుక్రవారం ప్రకాశం జిల్లా యర్రగుంటపాలెంలో కొందరు వ్యక్తులు టీడీపీ ముసుగులో వచ్చి అతని కారుపై దాడి చేయడం అమానుషమని ఈ సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జయరాజు, వీరాస్వామి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉనికిని కాపాడుకోవడం కోసమే నిమ్మల యాత్ర



వినిస్టన్ బాబు

పాలకొల్లు అర్బన్: స్థానిక ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు తన ఉనికిని కాపాడుకోవడం కోసం వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో దళిత, బహుజనులపై దాడులు జరుగుతున్నాయని యాత్రలు చేస్తున్నారని వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కుంచిలపల్లి వినిస్టన్‌బాబు ఆరోపించారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. సామాజిక చైతన్య యాత్రల పేరుతో పాలకొల్లు, యలమంచిలి, పోడూరు మండలాలతో పాటు పాలకొల్లు నుంచి నరసాపురం వరకు ఎమ్మెల్యే నిమ్మల పాదయాత్రలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో చంద్రబాబునాయుడుకి, పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడుకి బుద్ధిచెప్పడానికి ఓటర్లు సిద్ధంగా ఉన్నారన్నారు.

మేడపాడు వెంకమ్మ జాతర ప్రారంభం



మేడపాడులో గ్రామదేవత వెంకమ్మ వారిని పుట్టింటికి తీసుకువస్తున్న ధర్మకర్తలు

యలమంచిలి: మేడపాడు గ్రామ దేవతలు వెంకమ్మ, కనకదుర్గమ్మ, జువ్వాలమ్మ అమ్మవార్ల జాతర ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు శనివారం రాత్రి అమ్మవార్లను పుట్టింటికి తీసుకురావడంతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. మే నెల 7, 8, 9 తేదీల్లో జాతర నిర్వహించి 9వ తేదీ రాత్రి అమ్మవార్లను ఆలయ ప్రవేశం చేస్తారు. అప్పటి నుంచి ఐదు రోజులపాటు తీర్థ ఉత్సవాలు నిర్వహించడంతో జాతర ముగుస్తుందని ధర్మకర్తలు, జాతర ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

30 నుంచి దుర్గా వాహిని ప్రశిక్షణ వర్గ

పాలకొల్లు సెంట్రల్: పట్టణంలోని విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో దుర్గా వాహిని ప్రశిక్షణ వర్గ సమావేశం నిర్వహించనున్నట్లు విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు తటవర్తి కృష్ణమూర్తి తెలిపారు. శనివారం స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీ విశ్వహిందూ పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. పట్టణంలో విశ్వహిందూ పరిషత్ ప్రాంత స్థాయిలో ఏప్రిల్ 30 నుంచి మే 6వ తేది వరకూ సరస్వతి శిశుమందిర్‌లో దుర్గా వాహని ప్రశిక్షణ వర్గ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వర్గలో 16 నుంచి 35 సంవత్సరాల యువతులు పాల్గొనవచ్చని తెలిపారు. పూర్తి వివరాలకు 63800 74629కు ఫోన్ చేయవచ్చని సూచించారు. కార్యక్రమంలో నూకల మూర్తి, శ్రీనివాస్, గోపాలకృష్ణంరాజు, కల్పన, మారెమ్మ, ప్రభావతి పాల్గొన్నారు.

పర్యావరణ రక్షణకు మొక్కలు నాటాలి

పోడూరు: మానవాళితోపాటు జీవకోటి మనుగడకు మూలాధారమైన పర్యావరణాన్ని రక్షించుకోవడం ప్రతి వ్యక్తి బాధ్యత అని జడ్పీ ఫ్లోర్ లీడర్ గుంటూరి పెద్దిరాజు పిలుపునిచ్చారు. అప్పన్నచెరువు గ్రామం శివారు సబ్బేవారి పేటలో శనివారం ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని 'గోదావరి పర్యావరణ పరిరక్షణ సమితి' సేవా సంస్థను మొక్కలు నాటి ప్రారంభించారు. కార్యక్రమంలో పెదపాటి పెద్దిరాజు, చినిమిల్లి గణపతి రావు, వారణాసి శ్రీనివాసరావు, బి. చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు
- నరసాపురంలో ఘనంగా రంజాన్ వేడుకలు



రంజాన్ ప్రార్థనల్లో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు



మొగల్తూరులో ప్రార్థనల కోసం ర్యాలీగా వెళ్తున్న ముస్లింలు

నరసాపురం: ముస్లింల సంక్షేమానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. నివారం నరసాపురం దర్గాలో జరిగిన రంజాన్ ప్రార్థనల్లో ఆయన పాల్గొన్నారు. కష్టాల్లో ఉన్న ఇతరులను ఆదుకోమని, ఉన్నదాట్లో కొంతభాగం పేదలకు పంచమని, ఆకలితో ఉన్న వాడికి ఆహారం అందించమని ఖురాన్ ప్రభోధిస్తుంది చెప్పారు. వివరించారు. నామినేటెడ్ పోస్టుల్లో కూడా ముస్లింలకు తగిన ప్రాధాన్యం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కల్పించారని చెప్పారు. గతేఏడాది రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ముదునూరి ఈ ఏడాది మంజూరయ్యే ఎమ్మెల్యే నిధుల్లో రూ 25 లక్షలు మిషన్‌హైస్కూల్ రోడ్డులోని అంజుమన్ భవనానికి కేటాయిస్తానని హామీ ఇచ్చారు. హామీ మేరకు ముదునూరి నిధులు కేటాయింపు చేయడంపై ముస్లిం పెద్దలు హర్షం వ్యక్తం చేశారు. ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని భక్తిశ్రద్ధలతో పండుగ చేసుకున్నారు. కార్యక్రమంలో శాసన మండలి మాజీ చైర్మన్ ఎంఏ షరీఫ్, అంజుమన్ అధ్యక్షుడు షేక్ బులిమస్తాన్, కౌన్సిలర్ షేక్ యాకూబీబీ, ముస్లింపెద్దలు దావూద్ ఖాన్, షేక్ సిలార్ సాహెబ్, బడావలీ, ఇమామ్ అలీ, హౌలాలీ, అమీర్, మోబిన్ వైఎస్సార్ సీపీ నాయకులు మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, వైస్ చైర్‌పర్సన్ కామన నాగిని తదితరులు పాల్గొన్నారు.

మొగల్తూరులో..

మొగల్తూరు: రంజాన్ పండుగను శనివారం ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. నెల రోజులు పాటు ఉపవాసం చేసి రంజాన్ రోజున వేకువజామునే నమాజ్ చేసి ఈద్గాలో సమావేశమయ్యేందుకు ముస్లింలంతా ర్యాలీగా వెళ్లి మసీద్ పెద్ద షహబాజ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

పాలకొల్లులో..

పాలకొల్లు సెంట్రల్: రంజాన్ సందర్భంగా పట్టణంలో ముస్లింలు వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్) పండుగను భక్తి శ్రద్ధలతో ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. గత నెల రోజుల నుంచి ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లింలు పట్టణంలోని సున్నీ జామియా మసీద్‌లో ప్రార్థనలు చేశారు. రంజాన్ పండుగ పురస్కరించుకుని పూలపల్లిలో ఉన్న ఈద్గాలో రంజాన్ ప్రార్థనలు చేశారు. శాంతి సామరస్యానికి ప్రతీకగా నిలిచే రంజాన్ పండుగ ముఖ్య ఉద్దేశం దానధర్మాలు, సేవా కార్యక్రమాలు చేయడమేనని సున్నీ జామియా మసీద్ అధ్యక్షులు షేక్ రఫీ తెలిపారు. స్థానిక మారుతి సెంటర్ వద్ద షేక్ బాలీమా రంజాన్ పండుగ పురస్కరించుకుని మిత్రులకు, రోడ్డుపై వెళ్లే వాహనదారులు, పాదచారులకు సేమియా పంపిణీ చేయగా అందరూ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

కళాకారులకు సత్కారం

పాలకొల్లు అర్బన్: మండలంలోని పలు గ్రామాల్లో రంజాన్ వేడుకలు ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. దగ్గులూరులో అల్ మదీనా మసీదులో ముస్లీంలు ప్రత్యేక ప్రార్థనలు జరుపుకున్నారు. అల్ మదీనా ఫౌండేషన్ చైర్మన్, నూర్ బాషా ముస్లీం మైనార్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు హాజీ షేక్ ధరమ్ మదీనా ఆధ్వర్యంలో రంగస్థల కళాకారులను ఘనంగా సత్కరించి జ్ఞాపికలు బహూకరించారు. అలాగే పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. అనంతరం అన్నదానం చేశారు. ఎమ్మెల్సీ అంగర రామమోహన్, గ్రామ సర్పంచ్ విశ్వనాథం కనకభద్రం, ఎంపీటీసీ శాగా సత్యనారాయణల చేతుల మీదుగా పేదలకు నిత్యావసర వస్తువులు పంపిణీ, కళాకారులకు సత్కారాలు చేశారు. రచయిత, దర్శకులు లింగం సత్యనారాయణమూర్తి, ఏపీ ముస్లీం సంక్షేమ సంఘం మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు షేక్ రహమాన్ బేగం, సంఘ అధికార ప్రతినిధి గాజుల బాజీ, మసీదు ఇమామ్ మహ్మద్ అంజార్, మౌజాన్ షేక్ సిలార్ సాహెబ్, మసీదు సభ్యులు షేక్ చాన్ బాషా, పటాన్ సిలార్, షేక్ బాషా, షేక్ కొండా షరీఫ్, సకల కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షురాలు కొవ్వూరి శ్రీనివాసరాణి, కళాకారులు గుండా మురళీనాయుడు, చెల్లబోయిన రామిశెట్టి, షేక్ బాజీశ్రీ తదితరులు పాల్గొన్నారు.

సిద్ధాంతంలో

సిద్ధాంతం మదీనా మసీద్‌లో ఇమామ్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ములపర్రు మసీద్ లోనూ ఇమామ్ వసీం ప్రార్థనలు నిర్వహించి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

ముగిసిన ఉపవాస దీక్షలు



సిద్ధాంతం ఈద్ నమాజ్‌లో సందేశం ఇస్తున్న ఇమామ్

పెనుగొండ: రంజాన్ ఉపవాస దీక్షలు ముగియడంతో ఈద్ వేడుకలు శనివారం పెనుగొండ, ఇచంట మండలాల్లో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఏలేటిపాడు, అయితంపూడి, అయినపర్రు, కాకిలేరు గ్రామాల నుంచి ముస్లింలు పెనుగొండకు భారీగా తరలి వచ్చి ప్రార్థనల్లో పాల్గొన్నారు. పెనుగొండ జామియా మస్జిద్‌లో ముస్లిం సంక్షేమ సంఘం పర్యవేక్షణలో హాఫిజ్ దిల్‌షాద్ ఆధ్వర్యంలో ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు షేక్ నాగూర్ మీరా సాహెబ్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ తోటి వారితో స్నేహభావంతో మెలగాలన్నారు. కార్యక్రమంలో కోశాధికారి షేక్ సుజాయుద్దీన్, షేక్ బాషా, షేక్ మీరా షరీఫ్, రబ్బాని, షాకిర్, రంజాన్ షరీఫ్, రహ్మాన్, అగ్రికల్చర్ ఆఫీసరు షేక్ అబ్దుల్ రహీం, ఏలేటిపాడు నాగూరు, హుస్సేన్, యాసీన్, షేక్ మాయి, బూటాలు పాల్గొన్నారు.



పాలకొల్లు షాదీఖానాలో మత బోధకుని ప్రవచనం వింటున్న ముస్లింలు



దగ్గులూరులో కళాకారులను సత్కరిస్తున్న ఫౌండేషన్ చైర్మన్ హాజీ షేక్ ధరమ్ మదీనా



పెనుగొండ రంజాన్ ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లింలు

టీడీపీని ప్రజలు తరిమికొడతారు

పెనుమంట్ర: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు తెలుగుదేశం పార్టీని త్వరలో తరిమికొట్టేది బీజేపీ పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు నార్ని తాతాజీ అన్నారు. శనివారం బీజేపీ నాయకులతో కలిసి మార్టేరు రోటరీ క్లబ్ భవనంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. టీడీపీ అధినేత చంద్రబాబు జన్మదిన వేడుకలు సందర్భంగా ఆ పార్టీ నాయకుడు, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ బీజేపీని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పుట్టిన టీడీపీ 2019 ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీతో పొత్తు పెట్టుకోవడం చూసి, అధికారమే పరమావధిగా టీడీపీ పొత్తులు పెట్టుకుంటుందని రాష్ట్ర ప్రజలందరికీ స్పష్టమైందన్నారు. సమావేశంలో రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు ఉన్నమట్ల కపర్ది, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొవ్వూరి వెంకటరెడ్డి, పెనుమంట్ర మండల అధ్యక్షుడు కేహెచ్‌వీ ప్రసాద్‌రెడ్డి, ఆచంట మండల అధ్యక్షుడు ఎంఎస్‌వీ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయం



మజ్జిగ చలివేంద్రం ప్రారంభిస్తున్న సబ్ కలెక్టర్ సూర్యతేజ

పాలకొల్లు సెంట్రల్: వేసవికాలంలో చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయమని నరసాపురం సబ్ కలెక్టర్ యం సూర్యతేజ తెలిపారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న బీఆర్‌ఎంవీఎం ఉన్నత పాఠశాల వద్ద పాఠశాల 1981 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సీహెచ్ పెద్దిరాజు, పట్టణ సీఐ డి.రాంబాబు, ఎస్సై ఎస్.ముత్యాలరావు, పూర్వ విద్యార్థులు ప్రెసిడెంట్ వట్టం గణేశ్వరరావు, ముక్కు లక్ష్మీనారాయణ, కొరగింజల హనుమంతురావు, బీఆర్‌ఎంవీ స్కూల్ ఎన్‌సీసీ రాజు పాల్గొన్నారు.

సిద్ధాంతంలో

పెనుగొండ: సిద్ధాంతంలోని శ్రీరాజరాజేశ్వరి ఆటోయూనియన్ ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద మజ్జిగ చలివేంద్రాన్ని సర్పంచ్ చింతపల్లి గనిరాజు(చంటి) ప్రారంభించారు. శనివారం ఉదయం జరిగిన కార్యక్రమంతో చంటి మాట్లాడుతూ ప్రయాణికులకు దాహార్తిని తీర్చడానికి ఆటో యూనియన్ చేస్తున్న కృషిని అభినందించారు. కార్యక్రమంలో ఆటోయూనియన్ సభ్యులు, పంచాయతీ సభ్యులు పాల్గొన్నారు.

పేదల వైద్యానికి పెద్దపీట



తూర్పుపాలెంలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు



మార్టేరులో బుల్లమ్మాయి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పెనుగొండ: రాష్ట్రంలో పేదల వైద్యానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్ద పీట వేసారని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. శనివారం తూర్పుపాలెంలో పోడూరు మండలం కవిటం గ్రామానికి చెందిన పడాల బంగార్ రెడ్డికి రూ.2 లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును అందించారు. గత ప్రభుత్వంలో చంద్రబాబు ఆరోగ్యశ్రీ నిర్వీర్యం చేసి పేదలకు ప్రభుత్వ వైద్యం అందనివ్వకుండా ఇబ్బందులు పాలు చేశారని విమర్శించారు. సీఎం జగన్ పాలన చేపట్టిన తరువాత ఆరోగ్యశ్రీకి మళ్లీ జీవం పోశారన్నారు. ఆరోగ్యశ్రీ పరిధిలోకి మరిన్ని జబ్బులను తీసుకు వచ్చి వైద్యాన్ని అందుబాటులోకి తీసుకు వచ్చారన్నారు. అంతేగాకుండా, ఆరోగ్యశ్రీలోకి రాని జబ్బులకు ముఖ్యమంత్రి సహాయ నిధినుంచి ఆదుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో పోడూరు జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరు పెద్దిరాజు, ఆచంట ఏఎంసీ వైస్ చైర్మన్ గుబ్బల వీర బ్రహ్మం, మాజీ వైస్ చైర్మన్ పడాల అబ్బులు పాల్గొన్నారు.

బుల్లమ్మాయి కుటుంబ సభ్యులకు పరామర్శ

పెనుమంట్ర: మార్టేరు గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు కర్రి జోగిరెడ్డి తల్లి కర్రి బుల్లమ్మాయి(72) మృతిపై మాజీ మంత్రి, స్థానిక శాసన సభ్యులు చెరుకువాడ శ్రీరంగనాధరాజు విచారం వ్యక్తం చేశారు. శనివారం సాయంత్రం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సానుభూతిని తెలిపారు. బుల్లమ్మాయికు భర్త, ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్దకోడలు అనురాధ జోగిరెడ్డి మార్టేరు -2 ఎంపీటీసీగా పనిచేస్తున్నారు. ముందుగా బులమ్మాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి సంతాపం వ్యక్తం చేశారు. ఆయన వెంట జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీసుభాషిణి, ఎంపీపీ కర్రి వెంకటనారాయణరెడ్డి, సర్పంచ్ మట్టాకుమారి రాము, ఉపసర్పంచ్ కర్రి వేణుబాబు, ఎంపీటీసీ సభ్యులు గుడిమెట్ల లక్ష్మణరెడ్డి, సొసైటీ మాజీ అధ్యక్షుడు కొవ్వూరి బ్రహ్మేశ్వరరెడ్డి, వైఎస్సార్‌సీపీ మాజీ మండల కన్వీనర్ కర్రి విష్ణుకుమార్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి సత్తి వెంకటరెడ్డి, సత్తి సుబ్బారెడ్డి ఉన్నారు.

విద్యార్థుల కుటుంబాలకు పరామర్శ

పెనుగొండ: భీమలాపురంలో జరిగిన గోదావరి ప్రమాదంలో మృతి చెందిన వల్లూరు విద్యార్థుల కుటుంబాలను మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు శనివారం పరామర్శించారు. స్నానానికి వెళ్లి గోదావరిలో మునిగి గ్రామానికి చెందిన కామిశెట్టి గిరిధర్, కొండేపూడి భానుప్రసాద్‌లు మృత్యువాత పడ్డారు. వీరి కుటుంబాలతో పాటు ఇర్రింకి మధు కుటుంబసభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో ఆచంట ఏఎంసీ చైర్మన్ చిల్లే లావణ్య, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ధాన్యం కొనుగోళ్లు



శిరగాలపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్

యలమంచిలి: దళారుల ప్రమేయం లేకుండా అత్యంత పారదర్శకంగా ధాన్యం కొనుగోలు చేసి రైతులకు మద్దతు ధర సకాలంలో చెల్లిస్తామని జెడ్పీ చైర్మన్, వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి కవురు శ్రీనివాస్ చెప్పారు. శిరగాలపల్లి గ్రామంలో 2022–23 రబీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన ధాన్యానికి మద్దతు ధర ఇవ్వడమే కాకుండా, రైతులకు ఎటువంటి ఆర్థిక భారం లేకుండా ధాన్యాన్ని మార్కెట్‌కు తరలించడమే రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేయడానికి ప్రధాన కారణమన్నారు. ఈ పంటకు 100 కిలోల ధాన్యానికి కామన్ రకానికి రూ.2040, గ్రేడ్ వన్ రకానికి రూ.2060 చెల్లిస్తామన్నారు. ధాన్యం డబ్బులతోపాటు గోనె సంచులు, కూలీలు, రవాణా చార్జీలను 21 రోజుల్లో రైతుల ఖాతాలో జమ చేస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చిలుకూరి సుబ్బారావు చౌదరి, సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ చిలుకూరి మురళీకృష్ణ, వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు వీరవల్లి నరసింహమూర్తి, మాజీ సర్పంచ్ పైడి వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు దొంగ నాగలక్ష్మి, సొసైటీ సీఈఓ వేముల సుబ్రహ్మణ్యం, వీఆర్వో జడ్డు వెంకట రమణయ్య, వైఎస్సార్ సీపీ నాయకులు సజ్జా శ్రీనివాస్, దేవళ్ల సుబ్బారావు, వల్లూరుపల్లి బలరామమూర్తి, చిలుకూరి వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అండగా సీఎం జగన్

పెనుగొండ: రాష్ట్రంలో రైతుల అభ్యున్నతే లక్ష్యం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రైతులకు అండగా నిలుస్తున్నారని ఆచంట మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారాం అన్నారు. శనివారం కొడమంచిలి రైతు భరోసా కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వమే నేరుగా ధాన్యం కొనుగోలు చేస్తుందన్నారు. కొనుగోలు చేసిన 21 రోజుల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేసే విధంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు కాండ్రేగుల సత్యనారాయణ, రైతు సంఘ అధ్యక్షుడు మన్నే సుబ్బారావు, వీఆర్వో మిరియాల శేషగిరి, సొసైటీ కార్యదర్శి కాళ్లకూరి నాగేశ్వరరావు, అగ్రికల్చర్ అసిస్టెంట్‌లు నవీన్ శ్రీదేవి, వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొండేటి రమేష్ పాల్గొన్నారు.

గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్ జోరు



ఆర్యపేటలో నిర్వహించిన మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్ర



కేపీ పాలెంలో లబ్ధిదారులకు బ్రోచర్లు అందిస్తున్న నాయకులు

యలమంచిలి: సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరగాలంటే ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ గెలుపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆర్యపేట సర్పంచ్ మేడిది విజయ జ్ఞానమణి అన్నారు. ఆర్యపేట గ్రామంలో శనివారం జరిగిన 'జగనన్నే మా భవిష్యత్తు–మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. గ్రామంలోని అన్ని ప్రాంతాలలో పర్యటించి ప్రభుత్వ పాలనపై సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మానుకొండ సోమరాజు సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు యాండ్ర శ్రీనివాస్, దొంగ విజయ్‌కుమార్, బుంగా ఆంజనేయులు, కోరుకొండ ప్రసాద్, ఏనుగుపల్లి శ్రీను, గెద్దం మాణిక్యాలరావు, నల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మొగల్తూరులో..

మొగల్తూరు: రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు కావాలంటే జగనన్నే అధికారంలోకి రావాలని పార్టీ నాయకులు పేర్కొంటున్నారు. జగనన్నే మా భవిష్యత్- మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి లబ్ధిదారులకు బ్రోచర్‌లు అందిస్తూ స్టిక్కర్లు అందిస్తూ సమస్యలు అడిగి తెలుసుకుంటున్నారు. నాయకులు, గృహసారథులు, కన్వీనర్లు, వలంటీర్లు ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పాలనపై లబ్ధిదారుల స్పందనను తెలుసుకుంటున్నారు.

అలరించిన నృత్యప్రదర్శనలు

నరసాపురం: స్థానిక శ్రీ ఆదిపరాశక్తి నృత్యనికేతనం విద్యార్థులు పట్టణంలోని ప్రసిద్ధ శ్రీ ఆదికేశవ ఎంబేరుమానార్‌స్వామి ఆలయం వద్ద ప్రదర్శించిన కూచిపూడి నృత్యాలు అలరించాయి. శ్రీరామానుజస్వామివారి తిరునక్షత్ర ఉత్సవాల్లో భాగంగా కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఆదిపరాశక్తి నృత్య నికేతనం డైరెక్టర్ వలవల అనంతలక్ష్మీదేవి ఆధ్వర్యంలో ఆమె శిష్యులకు ఆలయ చైర్మన్ పుప్పాల వెంకట కృష్ణారావు, ఈఓ చాగంటి సురేష్‌నాయుడు విద్యార్థులకు జ్ఞాపికలు అందించారు.

నేడు మంత్రి ధర్మాన రాక

నరసాపురం రూరల్: రాష్ట్ర రెవిన్యూ శాఖా మంత్రి ధర్మాన ప్రసాదరావు ఆదివారం నరసాపురంలో పర్యటించినున్నారు. ఈ మేరకు చీఫ్‌విప్ ప్రసాదరాజు కార్యాలయం నుంచి శనివారం ఓ ప్రకటన వెలువడింది. తొలుత మంత్రి ధర్మాన మధ్యాహ్నం 2.30 గంటలకు నరసాపురం పట్టణంలోని చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు నివాసానికి చేరుకుంటారు. అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు మండలంలోని దర్బరేవు గ్రామంలో 1,754 ఎకరాల కంపెనీ భూములకు సంబంధించి 1,602 మంది రైతులకు దస్తావేజుల పంపిణీ చేస్తారు.